క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఆదిలాబాద్‌రూరల్: మావల మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

'సకాలంలో వేతనాలు అందిస్తాం'



సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్‌ఈ సంపత్‌కుమార్

సాక్షి ఎఫెక్ట్..

బేల: విలేజ్ వర్కర్లకు సకాలంలో వేతనాలు అందిస్తామని జిల్లా విద్యుత్ శాఖ ఎస్‌ఈ సంపత్‌కుమార్ అన్నారు. సోమవారం విలేజ్ వర్కర్ల వేతనాలపై సాక్షిలో ప్రచురితమైన ' వేతనాలు అందేదెప్పుడో?' కథనానికి ఆయన స్పందించారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను తనిఖీ చేసి, నిర్వహణపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ.. వేతనాలను చెల్లింపుల్లో జాప్యం లేకుండా వచ్చే నెల మొదటి వారంలో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈలు ఈదన్న, నందయ్య, ప్రభాకర్, హరికృష్ణ, ఏడీఈలు మహేందర్, జీవరత్నం, ఏఈలు, లైన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు

నేరడిగొండ: మండలంలోని కుప్టి జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. పటేల్ కేఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోడ్డుపై స్టిక్కర్లు ఏర్పాటు చేయడంతో పాటు వాహనాలు వేగంగా వెళ్లకుండా డ్రమ్ములను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధికారులు రాంమోహన్ రెడ్డి, సూర్యనారాయణ, పూసపత్రి వినేష్ పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

కైలాస్‌నగర్: పండిట్, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవిదాస్, పొచ్చన్న కోరారు. సోమవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును కలిసి వినతిపత్రం అందజేశారు. రెండు దశాబ్దాల నుంచి భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు లేక అన్యాయానికి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్యాం సుందర్ రెడ్డి, సత్యనారాయణ, విలాస్, రమేశ్ రవీంద్ర గౌడ్, హరిచంద్, జావిద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సర్పే సోంబాయి నారాయణ నేతకాని సమన్వయ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన సందర్భంగా సోమవారం నాయకులు ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఆదివారం నిర్వహించిన నేతకాని ఆత్మీయ సమ్మేళనంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు దుర్గం రాజేశ్వర్, జాడి రాజారెడ్డి, జాడి రవీందర్, జాడి లక్ష్మణ్, దుర్గే నారాయణ, కోలేట్‌కార్ పరమేశ్వర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం

నార్నూర్: గాదిగూడ మండలంలోని ఝరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం టీబీ వైద్య శిబిరం నిర్వహించారు. పది మందికి తేమడ పరీక్షలు చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు ఇఫ్రాత్ మాట్లాడుతూ.. టీబీ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దగ్గు, జ్వరం ఉంటే తేమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఈ రవీందర్, ఫార్మాసిస్ట్ సంధ్య, ఎల్‌టీ దయానంద్, మిర్జా, స్టాఫ్‌నర్స్ సురేఖ, గిరిజ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్లలో ఉండే అభాగ్యులు, యాచకులకు సోమవారం మానవసేవే మాధవ సేవ సమితి సభ్యులు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చిందం దేవిదాస్, ఉపాధ్యక్షుడు కనక నర్సింగ్, చిందం సాయిరాం పాల్గొన్నారు.

జైజంగో.. జైలింగో దీక్షల విరమణ

బేల: మండలంలోని చంపెల్లి గ్రామంలో గత నెల 24న స్వీకరించిన జైజంగో.. జైలింగో దీక్షలను సోమవారం విరమణ చేశారు. ఈసందర్భంగా గోండి ధర్మ గురువు పాహండీ కుపార్ లింగు చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మిక గురువు కుమ్రం గోపాల కృష్ణ మహరాజ్ ప్రధాన శిష్యుడు అర్క ఖమ్ము ఆధ్వర్యంలో దీక్షదారులకు కంకణాలు తొలగించి, మాల ధరణ విరమింపజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొరంగే జంగ్‌షా, గ్రామ పటేల్ కొరంగే సోనేరావు, తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న ప్రయాణ కష్టాలు

- గుబిడి రోడ్డు నిర్మాణానికి రూ.6 కోట్లు మంజూరు
- త్వరలో ప్రారంభం కానున్న పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



గుబిడి గ్రామానికి ప్రస్తుతం ఉన్న మట్టిరోడ్డు

తాంసి: భీంపూర్ మండలంలోని గుబిడి గ్రామస్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. కరంజి(టి) గ్రామం నుంచి గుబిడి వరకు 10 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేసింది. త్వరలో రోడ్డు పనులు ప్రారంభించనున్నారు. గత కొన్నేళ్లుగా గుబిడి గ్రామస్తులు మట్టి రోడ్డుపైనే రాకపోకలు సాగిస్తున్నారు. వర్షకాలంలో పూర్తిగా బురదమయంగా మారి తీవ్ర ఇబ్బంది పడేవారు. అత్యవసర సమయంలో గ్రామస్తులు ట్రాక్టర్ల ద్వారా వెళ్లేవారు.

వంతెన, రోడ్డు నిర్మాణం కోసం ఎన్నికల బహిష్కరణ

పెన్‌గంగా నది ఒడ్డున రాష్ట్ర సరిహద్దులో ఉన్న గుబిడి గ్రామం అభివృద్ధి చెందలేదు. గ్రామానికి రోడ్డు, వంతెన లేక గ్రామస్తులు ఇబ్బంది పడేవారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవిస్తే హామీలు ఇస్తున్నారు తప్పా.. అమలు చేయడం లేదు. దీంతో ఎన్నికలను బహిష్కరించారు. రాజకీయ నాయకులు ప్రచారానికి రావద్దని గ్రామస్తులు తీర్మానం చేసి, ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అప్పటి కలెక్టర్ దివ్య దేవరాజన్ వంతెన, రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఓటింగ్‌లో పాల్గొన్నారు. తన నిధుల ద్వారా తాత్కాలికంగా వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు.

నిధులు మంజూరు..

గుబిడి గ్రామస్తుల ప్రయాణ కష్టాలను దూరం చేసేందుకు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు దశల వారీగా నిధులు మంజూరు చేయిస్తున్నారు. గతేడాది గ్రామానికి వెళ్లే రోడ్డుపై కరంజి(టి) వాగు వద్ద వంతెన నిర్మాణం కోసం రూ.4కోట్లు మంజూరు చేశారు. ప్రస్తుతం వంతెన పనులు చురుగ్గా సాగుతున్నాయి. కరంజి(టి) నుంచి గుబిడి గ్రామానికి 10 కిలోమీటర్ల మేర బీటీరోడ్డు నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ ద్వారా రూ.6 కోట్లు మంజూర్ చేయించారు. త్వరలో టెండర్ ప్రక్రియ పనులు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం



మా గ్రామానికి గత కొన్నేళ్లుగా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడ్డాం. రోడ్డు, వంతెన నిర్మించాలని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు విన్నవించాం. దీంతో నిధులు మంజూరు చేయించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరుపున రుణపడి ఉంటాం.

– ఎల్పుల ప్రతాప్, సర్పంచ్, గుబిడి

సంతోషంగా ఉంది



మారుమూల గ్రామానికి రోడ్డు నిర్మాణం చేస్తారని అనుకోలేదు. గత కొన్నేళ్లుగా రోడ్డు నిర్మాణం కోసం అధికారులకు విన్నవించినా.. పట్టించుకోలేదు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉంది.

– ఇస్తారి, గుబిడి గ్రామస్తుడు

'కంటివెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఇచ్చోడ: ప్రజలు కంటివెలుగు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శిబిరం నిర్వాహకులు హరిత, గౌతమ్‌కుమార్ కోరారు. సోమవారం మండలంలోని కోకస్‌మాన్నూర్‌లో కంటి పరీక్షలు చేశారు. 550 మందికి పరీక్షలు చేయగా.. 200 మందికి క్యాట్‌లాక్ ఉండడంతో శస్త్ర చికిత్సలు నిమిత్తం రెఫర్ చేసినట్లు తెలిపారు. 150 మందికి కళ్లద్దాలు అందించారు.

మూడు రోజుల్లో 580 మందికి కంటి పరీక్షలు

నార్నూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు మూడు రోజులుగా కొనసాగుతోంది. హెచ్‌ఈవో చౌహాన్ నాందేవ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్యాలయంలో మూడు రోజుల పాటు మొత్తం 580 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. అందులో 30 మందికి కంటి ఆపరేషన్ కోసం రిఫర్ చేయగా.. 75 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో అప్తాలిక్ జయశ్రీ, హెచ్‌ఏ ఈశ్వర్, డీఈవో మహేశ్, సత్తవ్వ పాల్గొన్నారు.

పుస్తక రచన అభినందనీయం

ఆదిలాబాద్‌టౌన్: పాలిటెక్నిక్ విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా మెకానికల్ ఇంజనీరింగ్ లెక్చరర్ రవికుమార్ పుస్తకాన్ని రచించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ భరద్వాజ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 'అడ్వాన్స్‌డ్ ఇంజనీరింగ్ డ్రాయింగ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. లెక్చరర్లు రాజ్‌కుమార్, నర్సయ్య, క్రాంతికుమార్, రాజన్న, సంగీత, సురేష్, జ్యోత్స్నరాణి, విజయలక్ష్మి, యశస్వి, హేమలత, జ్యోతి, అహల్య, ప్రవీణ్, కిషోర్, సుధాకర్ పాల్గొన్నారు.

లక్ష్యాన్ని సాధించాలి

ఆదిలాబాద్‌రూరల్: విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఐటీడీఏ పీవో వరుణ్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఎస్టీ విద్యార్థుల కోసం కోచింగ్ సెంటర్, స్టడీ సర్కిల్‌ను డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి ప్రారంభించారు. మౌలిక వసతులు కల్పనలో భాగంగా ప్రభుత్వం ఇటీవల రూ.1.50 కోట్లతో భవనం నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు



ఇంద్రవెల్లి: రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల కవాతు

ఉట్నూర్: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని సీఐ సైదారావ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు కవాతు నిర్వహించాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై సుమన్ భరత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: అత్యవసర సమయంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సేవలు అందిస్తామని ఉట్నూర్ సీఐ సైదారావ్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ పాఠశాలలో, అంబేద్కర్ చౌక్ వద్ద అవగాహన కల్పించారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ప్రజల్లో ధైర్యం నింపి ఆత్మ విశ్వాసం పెంపొందేలా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎఫ్‌ఏ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీకాంత్, భీక్రమ్, ఎస్సై సునీల్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ఇచ్చోడ: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. సోమవారం బోథ్ మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరడంతో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. దేశ భవిష్యత్‌ను మార్చే సత్తా బీఆర్‌ఎస్‌కే ఉందన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మార్కెట్ చైర్మన్ రుక్మాన్‌సింగ్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు తాహెర్, బోథ్ సర్పంచ్ సురేందర్‌యాదవ్, రమణగౌడ్, రమేశ్ పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మించడం అభినందనీయం



భూమిపూజ చేస్తున్న మున్నూరుకాపు కులస్తులు

ఆదిలాబాద్‌రూరల్: ఇండ్లు లేని మున్నూరుకాపు పేద కుటుంబాలకు ఆదిలాబాద్ రూరల్ మండల మాజీ జెడ్పీటీసీ కొండ గంగాధర్ ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని సంఘం నాయకురాలు గండ్రత్ సుజాత అన్నారు. సోమవారం మండలంలోని యాపల్‌గూడ, అర్లి (బి) గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడలో ఆరు, అర్లి (బి) గ్రామంలో రెండు ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ ఎంపీపీ గండ్రత్ రమేష్, బీజేపీ మండల అధ్యక్షుడు సంతోష్, బీఆర్‌ఎస్ కౌన్సిలర్ ఉష్కం రఘుపతి, కాంగ్రెస్ తాంసి మండల అధ్యక్షుడు కొడాల సంతోష్, కాళ్ల విఠల్, కలాల శ్రీనివాస్, కైపెల్లి జైపాల్, అరుణ్, దండు మధుకర్, అరిగెల కిష్టయ్య, కొప్పుల చిన్న భూమన్న, భాస్కర్, దారట్ల సందీప్ పాల్గొన్నారు.

పరామర్శ

ఇచ్చోడ: బోథ్ మండలంలోని కనుగట్టలో బీజేపీ నాయకుడు అకుల రాజేందర్‌ను సోమవారం గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ పరామర్శించారు. వారం రోజుల క్రితం రాజేందర్‌కు మోకాలికి శస్త్ర చికిత్స జరిగింది. ఆయన వెంట బీజేవైఎం ఉపాధ్యక్షుడు మానాల శేఖర్, రంజిత్, విశాల్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: బోథ్ మండలానికి చెందిన బాబెరా పురుషోత్తం మహరాజ్ ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. సోమవారం బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ రిమ్స్‌లో ఆయనను పరామర్శించారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి



ఆదిలాబాద్‌టౌన్: నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్

ఆదిలాబాద్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపినబాటలో పయనించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నేతాజీ చౌక్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కార్తీక్, అక్షయ్, మహేష్, రితిక్, నిఖిల్, అరుణ్, అభిలాష్ బీజేపీ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, ఆదినాథ్, ముకుంద్ రావు, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్: సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ నాయకుడు కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చిత్రు, శంకర్, దేవిదాస్ పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి ప్రాథమిక పాఠశాలలో సోమవారం సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జ్యోతి సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ జయంతిని టీయూపీఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సుభాష్‌చంద్ర బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్‌ఎస్‌ఎస్ ఇందూర్ విభాగం ప్రచారక్ నరేష్, టీయూపీఎస్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ, నారాయణ, గోపాలకృష్ణ, మురళీ, శ్రీనివాస్, ప్రకాష్, విఠల్, కేశవ్, రితీష్ పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జగ్‌రాం అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం కళాశాలలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లెక్చరర్లు సంతోష్‌కుమార్, నర్సింగ్‌రావు, విజయ్‌కుమార్, రాజ్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్: నివాళులర్పిస్తున్న పాయల్ శంకర్



తాంసి: జయంతిలో పాల్గొన్న ఉపాధ్యాయులు

బేల: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం బీజేపీ, ఏబీవీపీల ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఠాక్రే మురళీధర్, మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, నాయకులు ఠాక్రే సందీప్, కోడే ప్రదీప్, జీవన్ రెడ్డి, బర్కాడే రాము, ఏబీవీపీ నాయకులు మాడవార్ హరిష్, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట స్టాఫ్‌నర్స్ నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న వసంతరాణి

కైలాస్‌నగర్: ఎనిమిది నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని రిమ్స్ ఆసుపత్రి కాంట్రాక్ట్ స్టాఫ్‌నర్సు వసంతరాణి సోమవారం నిరసన చేపట్టింది. కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైటాయించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 300 ఓసీఎస్ కింద నియామకమైన రిమ్స్ కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులకు గత ఎనిమిది నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అటెన్షన్ ప్లీజ్ — మరుగుదొడ్లు నిర్మించరూ?



నేరడిగొండ: మండల విద్యా వనరుల కేంద్రంలో మరుగుదొడ్లు కరువయ్యాయి. ఇక్కడ సమావేశాలు జరిగినప్పుడు మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి మరుగుదొడ్లు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: భూమారెడ్డి, ఎంఈవో, ఫోన్: 94934 30234

క్రీడలతో స్నేహభావం



ట్రోఫీ అందజేస్తున్న జోగు ప్రేమేందర్

జైనథ్: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ప్రతిఏటా వివేకానంద జయంతి సందర్భంగా మండలంలోని మాకోడలో వివేకానంద యూత్ సభ్యుల ఆధ్వర్యంలో క్రీడ పోటీలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఫైనల్ మ్యాచ్‌లో జైనథ్, యాపల్ గూడ జట్లు తలపడగా జైనథ్ జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు ట్రోఫీ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, గండ్రత్ రమేష్, తుమ్మల వెంకట్‌రెడ్డి, సర్పన్ లింగారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గడ్డం జగదీష్ రెడ్డి, వెంకన్న, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీవన స్థితిగతులపై అధ్యయనం



వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థినులు

నేరడిగొండ: మండలంలోని లఖంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చించోలి గ్రామంలో సోమవారం హైదరాబాద్‌కు చెందిన సెయింట్ ఆన్స్ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు పర్యటించారు. ఇక్కడి ప్రజల జీవన విధానంపై అధ్యయనం చేశారు. హిస్టరి ప్రొఫెసర్ సీతాజోషి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 32 మంది విద్యార్థినులు గ్రామాన్ని సందర్శించగా.. గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ప్రస్తుత పరిస్థితులు, ఉపాధి మార్గాలు, పిల్లలకు అందుతున్న విద్యాబోధన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఐటీడీఏ ఓఎస్‌డీ కృష్ణయ్య, ఐటీడీఏ ఏపీవో ఆత్రం భాస్కర్‌లు మాట్లాడుతూ.. గిరిజన శాఖ ఆధ్వర్యంలో తోటి కులస్తుల జీవన స్థితిగతులపై అధ్యయనం చేసి నివేదికను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జంగు, పంచాయతీ కార్యదర్శి రవికిరణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్



రిలే నిరాహార దీక్షలు విరమింపజేస్తున్న జెడ్పీ చైర్మన్ జనార్దన్

ఉట్నూర్: గిరిజన సంక్షేమ శాఖ అధీనంలో విధులు నిర్వర్తిస్తున్న నాలుగో తరగతి దినసరి కూలీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. 77 రోజులుగా సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ ఎదుట నాలుగో తరగతి ఉద్యోగులు దీక్షలు నిర్వహిస్తున్న శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. నిమ్మరసం అందించి దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఐటీడీఏ పరిష్కరించాల్సిన సమస్యలను పీవోతో మాట్లాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూ ఏసీ చైర్మన్ కనక లక్కేరావ్, డీడీటీడబ్ల్యూ దిలీప్‌కుమార్, నాయకులు మర్సకోల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.